ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

కొత్తగూడెం టౌన్, మే 21: సుజాతనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ మంగళవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి 20 శాతం తేమ ఉన్నట్లు గుర్తించి తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నిర్ణీత తేమశాతం (17) వచ్చే వరకు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం సుజాతనగర్‌లోని శ్రీదుర్గా పారాబోయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొని సకాలంలో సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డీఆర్‌డీవో విద్యాచందన, జిల్లా పౌర సరఫరాల కార్పొరేషన్ త్రినాథ్ బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, డీఏవో బాబురావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా కలిగి ఉండాలి

చుంచుపల్లి, జనవరి 21: ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా కలిగి ఉండాలని ఎస్‌బీఐ కొత్తగూడెం రీజనల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ అన్నారు. మంగళవారం రుద్రంపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో రూ.20 లక్షల చెక్కును ప్రమాదంలో మరణించి ఖాతాదారుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాతాదారులకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ సిబ్బంది ముందుటారన్నారు. పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి దూదిమెట్ల లింగయ్య గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ(పాయా)ని లింగయ్య కట్టాడు. లింగయ్య మరణించడంతో వారి కుటుంబసభ్యులకు రూ.20 లక్షల చెక్కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది లోన్ మేనేజర్ గుగులోత్ వెంకన్న, శశిప్రీతమ్, హనుమంతు, సీఎస్‌పీ నిర్వాహకులు సింగంఅరుణ్‌కుమార్, రాజేష్ బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

సెంట్రల్ జీవో వేతన బకాయిలు చెల్లించాలి

మణుగూరు టౌన్, మే 21: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీకేవోసీ వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన సెంట్రల్ జీవో వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ ఆధ్వర్యంలో మంగళవారం పర్సనల్ మెనేజర్ సింగు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వేల్పుల సామేలు, పొడుతూరి ప్రసాద్, రెబ్బలపల్లి వెంకటాచారి, వేరుపుల నాగేశ్వరరావు, గుగులోత్ కస్నా, మంచాల మహర్షి, గుగులోత్ కల్యాణ్, కోయిల రాజు పాల్గొన్నారు.

నిథిమ్ ఆధ్వర్యంలో అడ్మిషన్లు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం, మే 21 (నమస్తే తెలంగాణ): నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్) ఆధ్వర్యంలో 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కలెక్టర్ ప్రియాంక ఆల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 26 ఎకరాల సువిశాల క్యాంపస్‌లో మూడు కోర్సులను ఈ సంస్థ అందిస్తుందని, అంతర్జాతీయ స్థాయిలో ఐఐటీ, ఐఐఎం సంస్థల లాగా టూరిజం హాస్పిటాలిటీ కోర్సులకు పేరుగాంచిందని ఆమె తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9553700035, 9490435240, 9553700034 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

కాంట్రాక్టర్ మృతికి సంతాపం


నివాళి అర్పిస్తున్న నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ, మే 21: పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ చనుమోలు వెంకట్రావ్ (79) మంగళవారం ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న నామా నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాల్వంచ రూరల్, మే 21: విద్యుత్ మరమ్మతుల కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం నాలుగు గంటల పాటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరకవాగు రైల్వే అండ్ బ్రిడ్జి వద్ద విద్యుత్‌లైన్ మరమ్మతు కారణంగా బుధవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. యానంబైలు సబ్‌స్టేషన్ పరిధిలోని కిన్నెరసాని, కోడి పుంజుల వాగు, పునుకుల, సత్యనారాయణపురం, రెడ్డిగూడెం, ఉల్వనూరు పంచాయతీల్లో కరెంట్ నిలిపివేస్తున్నామన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పాల్వంచ బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్ రమేష్,** S/o: **లచ్చిరాం, వయస్సు** : 33 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 5-5-27, గాంధీనగర్, పాల్వంచ, పాల్వంచ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన, పాల్వంచ పట్టణ, టీచర్స్ కాలనీ యందు నేను మీకు విక్రయించిన సర్వే నెం. 711 మింజుమలే పాత ఇ.నెం. 9-157నకు సరియగు కొత్త ఇ.నెం. 9-2-162 దాఖలా RCC బిల్డింగ్ అందుకు అనుబంధమైన ఖాళీ స్థలంతో సహ గల దాని మొత్తం వైశాల్యం 194.22 చ॥గ॥ / 162.39 చ॥మీ॥ ఇందులో నిర్మితమైన RCC బిల్డింగ్ కట్టుబడి వైశాల్యం 634.88 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. : 915/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : మున్సిపల్ రోడ్, **పడమర** : సప్పిడి జగన్నాధం గారి ఇల్లు, **ఉత్తరం** : దేవరశెట్టి క్రిష్ణమూర్తి గారి ఇల్లు, **దక్షిణం** : మున్సిపల్ రోడ్.
పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

నిరుద్యోగులకు సువర్ణావకాశం
★Training and Placements ...
BPO మరియు Software Companies లో నిష్ణాతులైన 15 సం॥ ల అనుభవం కలిగిన ఫ్యాకల్టీ చేత ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ చూపించబడును. వివరాలకు సంప్రదించండి ॥. 7731948028
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

సారపాక: తాళ్లగొమ్మూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ : ప్రచారం చేస్తున్న నాయకులు

సారపాక, మే 21: ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు జలగం జగదీష్, కొనకంచి శ్రీను, చుక్కపల్లి బాలాజీ, బెజ్జంకి కనకాచారి, చల్లకోటి పూర్ణ, బిట్రా సాయిబాబా, చట్టు ఆంజనేయులు, తుపాకుల రవికుమార్, పంగి సురేష్, తిరుపతి ఏసోబు, బానోతు శ్రీను పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ, మే 21: రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్‌వీ పట్టణ అధ్యక్షుడు జూపల్లి దుర్గాప్రసాద్ కోరారు. మంగళవారం పట్టణంలో పట్టభద్రులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బడేటి రాజేశ్వరి, మోహతాజ్ సైపుల్లా, రవి కిరణ్, అఖిల పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, మే 21: రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు మూడ్ జయరామ్ నాయక్ కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి అని, తాను ఎమ్మెల్సీగా ఎన్నికైతే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో పట్టభద్రులు, నాయకులు పాల్గొన్నారు.

కూనవరంలో ..

మణుగూరు టౌన్, మే 21: రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం జడ్పీటీసీ పోశం నర్సింహారావు మంగళవారం కూనవరం పంచాయతీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ నగర్‌లోని గ్రాడ్యుయేట్స్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. బిట్స్ పిలానీలో ఉన్నత చదువులు చదివిన రాకేశ్‌రెడ్డి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కృషి చేస్తారని హామీ ఇచ్చారు. రాకేశ్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మడి వీరన్న, ఉప్పుతల రామారావు, బర్ల సురేష్, వెంకన్న, వంక సూరయ్య, గుగులోత్ హటియ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, మే 21: స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో ముత్యాలమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జాతరలో మూడో రోజు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మెచ్చాకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి సత్కరించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, గాజుబోయిన ఏసు, యార్లగడ్డ శ్రీను, ఉయ్యాల చినవెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, జిన్నా ఉన్నారు.

మెడికల్ ఇన్‌వాలిడేషన్ సౌకర్యం కల్పించాలి

పాల్వంచ, మే 21: విద్యుత్ ఉత్పాదన సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు మెడికల్ ఇన్‌వాలిడేషన్ సౌకర్యం కల్పించాలని పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం జరిగేంత వరకు తాము ఊరుకోమని అన్నారు. ఆర్టిజన్లకు మెడికల్ ఇన్‌వాలిడేషన్ సౌకర్యం కల్పించి వారిపై దయ చూపించాలని ఉన్నతాధికారులను కోరారు.

60 శాతం పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి

అశ్వారావుపేట, మే 21: సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు 60 శాతం పూర్తయ్యాయని, వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఈఈ కోటగిరి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్డిగూడెం సమీపంలో ప్రాజెక్టు పైప్‌లైన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పైప్‌లైన్‌కు ఎక్కువ ప్రాముఖ్యత ఉండగంతో నాణ్యత కొరవడితే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దమ్మపేట మండల అర్లపెంట నుంచి అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం వరకు రూ.12 కోట్లతో 5.2 కిలో మీటర్ల మేర పైప్‌లైన్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పైపులకు రెండు వైపులా వెల్డింగ్ చేయాల్సి ఉన్నందున ఎక్కువ సమయం పడుతుందని, పనుల్లో వేగం కంటే నాణ్యతకు ప్రాముఖ్యతనిస్తున్నట్లు వివరించారు. ఆయన వెంట డీఈఈ ఎల్ కృష్ణ ఉన్నారు.

స్పందించిన హృదయాలు

పర్ణశాల, మే 21: జీవచ్ఛవంలా మంచానికే పరిమితమైన దివ్యాంగుడు సోయం రాముకు పలువురు దాతలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని పర్ణశాల పంచాయతీకి చెందిన సోయం సత్యం –సావిత్రి దంపతుల కుమారుడు రాము పుట్టుకతో వికలాంగుడు. 5 సంవత్సరాల క్రితం తల్లి మరణించగా ఏడాదిన్నర క్రితం తండ్రి సత్యం కూడా అనారోగ్యంతో మరణించాడు. దీంతో వికలాంగుడైన రాము బాగోగులు తన సోదరి సమ్మక్క చూస్తుంది. కనీసం ఉండడానికి సరైన ఇల్లు లేక కుటుంబాన్ని పోషించడానికి మంచాన పడ్డ తమ్ముడిని వదిలి బయటకు వెళ్లలేక సోదరి సమ్మక్క అష్టకష్టాలు పడుతున్నది. ఈ క్రమంలో గోవిందాపురంలో ఓ కార్యక్రమానికి వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు స్థానికులు రాము పరిస్థితిని వివరించారు. స్పందించిన ఆయన తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. దండు సుబ్బరాజు రూ.10 వేలు, కాపుల నాగరాజు రూ.5 వేలు, కొమరం దామోదర్‌రావు రూ.5 వేలు, తెల్లం లక్ష్మీనారాయణ రూ.2 వేలు, దేవరపల్లి క్రికెట్ టీం రూ.3 వేలు, పెద్దబండిరేవు క్రికెట్ టీం రూ.2 వేలు, గోవిందాపురం కొమరం బీమ్ మేనేజ్‌మెంట్ రూ.4 వేలు సోయం రాముకు సహాయం చేశారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఇల్లెందు రూరల్, మే 21: వాకింగ్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం జేకే కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానాన్ని సింగరేణి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్ పనులు, గ్రౌండ్‌లో పార్కు ఏర్పాటు, తదితర పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు జీవీ మోహన్‌రావు, రవికుమార్, హరినారాయణ పాల్గొన్నారు.

చేతి బోర్లను పరిశీలించిన ఎంపీవో

ఆళ్లపల్లి, మే 21: మండలంలో పనిచేయని చేతిబోర్లను ఎంపీవో బత్తుల శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. పంచాయతీల కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని పనిచేయని బోర్లను గుర్తించి వాటికి మరమ్మతులు చేయించాలని తెలిపారు. మండల కేంద్రంలోని జీసీసీ కార్యాలయం వద్ద ఉన్న బోర్లకు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మే 21: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో మంగళవారం రామయ్యకు అర్చకులు ఘనంగా కల్యాణం నిర్వహించా రు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలను సంప్రదాయబద్ధంగా జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామికి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

నవగ్రహాల మండపానికి శంకుస్థాపన

అశ్వాపురం, మే 21: మండలంలోని మొండికుంట గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో ఉప ఆలయాల నిర్మాణంలో భాగంగా నవగ్రహాల మండపానికి ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి స్థపతి సమక్షంలో మంగళవారం భూమిపూజ చేశా రు. ఆలయ నిర్మాణం చుట్టూ ప్రహరీ, తూర్పు ద్వారం, ఉత్తర ద్వారాల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ సెట్‌లో సాత్విక్‌కు రాష్ట్రస్థాయి మూడో ర్యాంక్

సాత్విక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

టేకులపల్లి, మే 21: ఇటీవల విడుదలైన ఈ సెట్ పరీక్షలో మండలానికి చెందిన తేజావత్ సాత్విక్‌కు రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించాడు. మండలంలోని కోక్యతండా గిరిజన తండాకు చెందిన సాత్విక్ తండ్రి సులానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్నారు. సాత్విక్ ర్యాంకు సాధించడం పట్ల మండలానికి చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాత్విక్ ఇంటికెళ్లి శాలువకప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జీ మోతీలాల్, ఎం బాలు, ఏ రమేష్, బీ మోహన్, ఎన్ రామచందర్, ఎల్ గణేశ్ పాల్గొన్నారు.

మండలంలో భారీ గాలిదుమారం


తోగ్గూడెంలో రోడ్డుపై పడిన చెట్లను తొలగిస్తున్న సిబ్బంది

పాల్వంచ రూరల్, మే 21: మండలంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం గాలీదుమారం బీభత్సం సృష్టించింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు వివరీతమైన గాలులు వీచాయి. గ్రామాల్లో పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. కేశవాపురం, జగన్నాథపురం, నాగారం, తోగ్గూడెంలో బలమైన గాలులు వీచాయి.

మండలంలో కురిసిన మోస్తరు వర్షం

గాలికి ఎగిరిపోయిన రేకులు

అన్నపురెడ్డిపల్లి, మే 21: మండల వ్యాప్తంగా మంగళవారం ఈదురు గాలులు వీచి, ఓ మోస్తరు వర్షం కురిసింది. వానకు మామిడి కాయలు నేలరాలాయి. కొన్ని చోట్ల చెట్లు విరిగి పడిపోయాయి. రాజాపురంలో ఇంటి ముందు రేకులు గాలికి ఎగిరిపోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వర్షం రాకతో వాతావరణం ఒక్క సారిగా చల్లబడిపోయింది. వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులతో పాటు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

గుర్రంగూడెంలో డ్రైనేజీ నిర్మాణంపై వివాదం

చంద్రుగొండ, మే 21: మండలంలోని గుర్రంగూడెం గ్రామంలో ఓ డ్రైనేజి నిర్మాణంపై వివాదం నెలకొంది. డ్రైనేజి నిర్మాణం వల్ల తమ పొలాలకు మురుగునీరు వస్తుందని కొందరు రైతులు ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం పీఆర్ ఏఈ శ్రీనివాసరావు గుర్రంగూడెం గ్రామాన్ని సందర్శించి, డ్రైనేజిని పరిశీలించారు. మండల పరిషత్ నిధులు రూ.3లక్షల అంచనా వ్యయంతో డ్రైనేజి మంజూరు చేశారు. డ్రైనేజి నిర్మాణం వల్ల మురుగునీరు ఎటు ప్రవహిస్తుందనే విషయాలపై లెవల్ వేసి, కొలతలు నమోదు చేసుకున్నారు. పూర్తి విషయాలు ఉన్నతాధికారులకు తెలియజేస్తామని, అవసరం అయితే డ్రైనేజిని నిర్మిస్తామని, అవసరం లేకుంటే నిలిపివేస్తామన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించండి

చంద్రుగొండ, మే 21: ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని రాజకీయ పార్టీలను తహసీల్దార్ సంధ్యారాణి కోరా రు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పా టు చేశామన్నారు. మండలంలో 783 మంది ఓటర్లు ఉన్నారని, వీరందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ ఓటు స్లిప్‌లు పంపిణీ

అశ్వారావుపేట టౌన్, మే 21: ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల అధికారులు ఓటు స్లిప్‌లను అందజేస్తున్నారు. మంగళవారం బూత్ లెవల్ అధికారులు ఇంటింటికెళ్లి పట్టబద్రులకు స్లిప్‌లు అందజేస్తున్నారు. ఈ ఏర్పాట్లను తహసీల్దార్ కృష్ణప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



జూలూరుపాడు: మాట్లాడుతున్న కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, చర్ల: మాట్లాడుతున్న సీఐ రాజువర్మ, అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న ఎస్సై చంద్రశేఖర్

జూలూరుపాడు, మే 21: నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యాపారులపై కేసు నమోదు చేయడంతో పాటు షాపు సీజ్ చేస్తామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం విత్తనాలు, పురుగు మందుల వ్యాపారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్‌రాజు, షాపుల యజమానులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు

అన్నపురెడ్డిపల్లి, మే 21: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో షాపు యజమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అనుమతి పొందిన విత్తనాలే అమ్మాలి

చర్ల, మే 21: అనుమతి పొందిన కంపెనీల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు విక్రయించాలని సీఐ రాజువర్మ డీలర్లకు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విత్తన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

టేకులపల్లి, మే 21: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని టేకులపల్లి ఎస్సై సైదా రవూఫ్ హెచ్చరించారు. మంగళవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో విత్తన, ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపు ల యాజమానులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ నిబంధనల మేరకే విత్తనాలు విక్రయించాలి

అశ్వారావుపేట, మే 21: వ్యవసాయ సీజన్‌లో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ జితేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఎరువుల దుకాణదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఛత్తీస్‌గఢ్‌లో పది మంది మావోయిస్టుల అరెస్టు

కొత్తగూడెం క్రైం, మే 21: ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ నిర్మూలన ఆపరేషన్స్‌లో భాగంగా సుక్మా జిల్లా పోలీసులు పదిమంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అక్కడి పోలీస్ అధికారుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా బొటేటాంగ్, రాసపల్లి, పీనచంద, ఏరపల్లి, మెట్టుముడెం పరిసర ప్రాంతాల్లో డీఆర్‌జీ, కోబ్రా 204, 206, 208 బెటాలియన్లకు చెందిన బలగాలు ఇటీవల సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్లు నిర్వహించాయి. ఈ క్రమంలో జవాన్లను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన పదిమంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో మడివి జోగా, మడివి బుస్కా, పదామ్ జోగా, సోడీ గంగా, మడివి హుంగా ఉన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 1న చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని మినపా వెళ్లే మార్గంలో ఒక గ్రామస్తుడిని అపహరించి హత్య చేసిన ఘటనలో వీరు కీలకపాత్ర పోషించారు. అంతే కాకుండా వీరిపై గతంలో అనేక విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్న కేసులు నమోదై ఉన్నాయి.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి


కుంజా నాగేంద్రబాబు


సోయం నాగేంద్రబాబు (ఫైల్)

దమ్మపేట, మే 21: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందిన ఘటన దమ్మపేట మండలంలో మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రిగుట్ట గ్రామానికి చెందిన కుంజా నాగేంద్రబాబు, గండుగులపల్లి గ్రామానికి చెందిన సోయం నాగేంద్ర బాబు, గోరం సాగర్ ముగ్గురు మోటర్ సైకిల్‌పై పట్వారిగూడెం మీదుగా దమ్మపేట వెళ్తుండగా పట్వారిగూడెం సర్కిల్‌లో పాల్వంచ వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో కుంజా నాగేంద్రబాబు (19) మృతి చెందాడు. సోయం నాగేంద్రబాబు (19) సత్తుపల్లిలో వైద్యం అందించి వైద్యుల సూచనతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. గోరం సాగర్ సత్తుపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

మరో ప్రమాదంలో..

మండలంలోని కటుకూరు గ్రామానికి చెందిన పర్శిక రమేశ్ అదే గ్రామానికి చెందిన చరణ్ (16) తో కలిసి మోటర్ సైకిల్‌పై దమ్మపేట వెళ్తుండగా లారీ ఢీకొనడంతో చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మట్టి, ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు స్వాధీనం

దుమ్ముగూడెం, మే 21: దుమ్ముగూడెం ఎస్ఎల్ఎన్ పవర్ ప్రాజెక్టు యాజమాన్యం ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి, ఇసుకను లారీల ద్వారా తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు మంగళవారం పట్టుకొని సీజ్ చేశారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎస్ఎల్ఎన్ పవర్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలో దిగువన ఉన్న ఇసుక, మట్టిని అక్కడి నుంచి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారన్న సమాచారం వచ్చింది. వెంటనే తహసీల్దార్ చంద్రశేఖర్ సిబ్బందిని పంపగా ఘటనా ప్రదేశంలో ఉన్న ఆరు వాహనాలను స్వాధీనం చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.

అక్రమ కట్టడం కూల్చివేత

కొత్తగూడెం అర్బన్, మే 21: పట్టణంలోని 24వ వార్డులో అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని మంగళవారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఇటీవల 'నమస్తే' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు డ్రైనేజీ పక్కన నిర్మించి ఆ స్థలాన్ని కబ్జా చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు విచారించి కూల్చివేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి హెచ్చరించారు.

ఆరుగురు బైక్ దొంగలు అరెస్టు


నిందితులతో పోలీసులు

దుమ్ముగూడెం, మే 21: కొంతకాలంగా బైక్‌లు చోరీ చేస్తున్న నిందితులు, ద్విచక్రవాహనాలను దుమ్ముగూడెం ఎస్సై గణేష్ స్వాధీనం చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం, భద్రాచలం మండలాల్లో, ఏపీలోని ఏటపాక మండలాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం శివారులో ఎస్సై గణేశ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు రెండు ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వాహనాలు దొంగతనం చేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో వివరాలు సేకరించగా ఈ రెండు వాహనాలే కాకుండా మరో నాలుగు ద్విచక్రవాహనాలను సుజ్ఞానపురంలో భూక్యా సోమ్లాకు విక్రయించినట్లు తెలిపారు. ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులు భద్రాచలం అశోక్‌నగర్‌కు చెందిన మల్లా రవీందర్, దూళ్ల శ్రీనివాస్, బూర్గంపహాడ్ గొమ్మూరుకు చెందిన బూరం అనిల్‌కుమార్, మండలంలోని సుజ్ఞానపురానికి చెందిన భూక్యా సోమ్లాలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.